క్లుప్తంగా

విద్యతో పాటు క్రీడలూ అవసరమే



విద్యార్థులను అభినందిస్తున్న పీడీ రాణి

ఇందుకూరుపేట : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ అవసరమేనని గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాణి అన్నారు. మండలంలోని ఇందుకూరుపేట ఏపీటీడబ్ల్యూ బాలుర వసతి గృహాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఆటలతో మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండొచ్చన్నారు. తొలుత విద్యార్థులు, ఉపాధ్యాయులతో పలు విషయాలపై ఆరాతీశారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మానిటరింగ్ అధికారిణి శాంతకుమారి, ప్రిన్సిపల్ ఎ.జనార్దన్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న పీడీ సాంబశివారెడ్డి

మనుబోలు : రైతుల ఆర్థికాభివృద్ధే తమ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో జరుగుతున్న రైతు ఉత్పత్తిదారుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని, మాట్లాడారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్(ఎఫ్‌పీజీ), ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీఓ) ద్వారా రైతులకు మెరుగైన పద్ధతులు, సమష్టి ప్రయోజనాలు, మార్కెటింగ్ సౌకర్యాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. మండలంలో ఇప్పటికే 127 ఎఫ్‌పీజీలు ఉన్నాయని, వీరి ద్వారా వ్యవసాయ పనిముట్లు తక్కువ ధరలకే అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం వనజాక్షి పాల్గొన్నారు.

ఆర్థికంగా వృద్ధి చెందాలి



ఫిష్ ఆంధ్ర షాపును ప్రారంభిస్తున్న శ్రీనివాసులురెడ్డి

ఇందుకూరుపేట : అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందడమే సీఎం వైఎస్ జగనన్న లక్ష్యమని ఇందుకూరుపేట కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. మండలంలోని కొమరిక గ్రామంలో వెంకటశేషయ్యకు చెందిన ఫిష్ ఆంధ్ర షాపును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీ నేతలు కైలాసం ఆదిశేషారెడ్డి, చెన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గూడూరు ప్రభాకర్‌రెడ్డి, జి.శివకుమార్‌రెడ్డి, బండ్ల జనార్దన్, సురేంద్రబాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



పొదలకూరు : పట్టణ పరిధిలో పంచాయతీ నిర్వాహకులు స్పెషల్ డ్రైవ్ కింద ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒకటో వార్డులో వరుసగా మూడోరోజు కూడా మురుగు కాలువల పూడికలను తొలగించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ మాట్లాడుతూ పంచాయతీ నిర్వాహకులు పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా స్పెషల్ డ్రైవ్ కింద రెండు మాసాల పాటు 18 వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతుండడం మంచి పరిణామంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వార్డుసభ్యుడు ఎస్‌కే అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో అదుపుతప్పి వ్యక్తి మృతి



శివకృష్ణ మృతదేహం

కోవూరు (బుచ్చిరెడ్డిపాళెం) : ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని దామరమడుగు జాతీయ రహదారి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. రేబాల నెహ్రూ నగర్ కాలనీకి చెందిన అన్నపల్లి శివకృష్ణ(28) బుచ్చిరెడ్డిపాళెం నుంచి నెల్లూరుకు కూరగాయలు వేసుకొని ఆటోలో బయలుదేరాడు. దామరమడుగు సమీపంలోకి వచ్చేసరికి ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో శివకృష్ణ తలకు తీవ్రగాయం కావడంతో 108లో బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై వీరప్రతాప్ తెలిపారు.

పక్కాగా జగనన్న ఆరోగ్య సురక్ష

జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లు సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పక్కాగా జరుగుతోంది. ఆయా గ్రామాల ప్రజలు విశేషంగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నారు.



పొదలకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన గ్రామస్తులు



కోవూరు : వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్



పొదలకూరు : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్

పొదలకూరు : మండలంలోని తోడేరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. మహ్మదాపురం వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటుచేశారు. హెల్ప్‌డెస్క్ ద్వారా క్యాంపునకు వచ్చిన రోగులను వలంటీర్లు, సిబ్బంది వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లారు. ఇంటింటి సర్వేలో అందజేసిన టోకెన్ల ద్వారా వైద్యపరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. శిబిరంలో పొదలకూరు సీహెచ్‌సీ వైద్యనిపుణులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రేబాలలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం జరిగింది. స్పెషలిస్ట్ డాక్టర్లు గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ శ్రీనివాసులు, పార్టీ నేతలు పి.శ్రీనివాసరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, మస్తానయ్య, ఎంపీటీసీ రమణమ్మ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ముత్తుకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గండవరం సుగుణ విజ్ఞప్తి చేశారు. మండలంలోని ముసునూరువారిపాళెం సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. టోకెన్ తీసుకున్న 372 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య నిపుణులు శ్రీనివాసులు, చందనప్రియ వారి సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్‌లు మునుకూరు జనార్దనరెడ్డి, విజయకుమార్, మండల పరిషత్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

'ఆరోగ్యాంధ్రప్రదేశ్' లక్ష్యంగా..

తోటపల్లిగూడూరు : 'ఆరోగ్యాంధ్రప్రదేశ్' లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్ అన్నారు. మండలంలోని వరకవిపూడి సౌత్‌ఆములూరు సచివాలయ పరిధిలోని విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు బుధవారం జరిగింది. దాదాపు 540 మందికి వైద్య సిబ్బంది వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం శంకరయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, తహసీల్దార్ లావణ్య, ఎంపీడీఓ హేమలత, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, స్థానిక నేతలు కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కోవూరు : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యుడు నిరంజన్‌బాబు రెడ్డి అన్నారు. కోవూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు



ముత్తుకూరు : ఎంవీపాళెంలో మందుల కిట్ అందజేత



తోటపల్లిగూడూరు : వరకవిపూడిలో పౌష్టికాహారం అందజేత



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఆరోగ్య సురక్ష కిట్‌ను అందజేస్తున్న నాయకులు



కోవూరు : ఈసీజీ చేస్తున్న వైద్యసిబ్బంది

నేడు నార్తురాజుపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాళెం సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు కొడవలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.రామకృష్ణ బుధవారం తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు జనరల్ సర్జన్‌లు కూడా ఆరోగ్య పరీక్షలు చేస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్

విడవలూరు : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెద్దపాళెంలో ఆరోగ్య సురక్ష క్యాంపును బుధవారం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణితో పాటు అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు లక్షయ్య, వైఎస్సార్‌సీపీ నేత పి.అచ్యుత్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బి.గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా భూమిపూజ

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల పడమటి హరిజనవాడలో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయ మండపం నిర్మాణానికి సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో వవ్వేరు బ్యాంక్ చైర్మన్ ఎం.గోవర్ధన్‌రెడ్డి, పార్టీ నేతలు శివరామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రసన్న పరామర్శ

కోవూరు : ఇటీవల వినాయక చవితి నిమజ్జన సమయంలో మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన మనోజ్‌కుమార్ విద్యుదాఘాతానికి గురై చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆ కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. విద్యుత్ వైర్లు కిందకి ఉండడంతో ఇలాంటి ప్రమాదం జరిగిందని, దీనిని సరిచేయాలని వారు కోరగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సర్పంచ్ లక్ష్మీకుమారి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ మోషే పాల్గొన్నారు.

వీఎస్‌యూ విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

వెంకటాచలం : మండలంలోని కాకుటూరు వద్దనున్న విక్రమసింహపురి యూనివర్సిటీ(వీఎస్‌యూ)లో విద్యార్థులకు వైస్ చాన్సలర్ జీఎం సుందరవల్లి చేతుల మీదుగా ఉచితంగా కళ్లద్దాలను బుధవారం పంపిణీ చేశారు. వీఎస్‌యూ సోషల్ వర్క్ విభాగం, ఆంధ్ర విద్యార్థి సంఘం, హైమావతి వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సీల్ కంపెనీ, ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో గత మూడు రోజుల నుంచి వీఎస్‌యూలో శిబిరం నిర్వహించి, కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థులను గుర్తించారు. ఈ మేరకు వాటిని వీసీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మొత్తం 250 మందికిపైగా విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ కె.సునీత, కార్యక్రమ కోఆర్డినేటర్ ఆర్.మధుమతి, బీవీ సుబ్బారెడ్డి, ఆంధ్ర విద్యార్థి సంఘ నేత తురకా ప్రసాద్, హైమావతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి కంటి అద్దాలను అందజేస్తున్న వీఎస్‌యూ వీసీ

ప్రగతి సూచికపై దృష్టి సారించాలి

• ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

కొడవలూరు : పంచాయతీల ప్రగతి సూచికపై అన్ని శాఖల వారు దృష్టి సారించాలని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్నిశాఖల అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. పంచాయతీల అభివృద్ధికి తొమ్మిది అంశాలను ప్రభుత్వం సూచించిందన్నారు. ఆ తొమ్మిది అంశాలను అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించి గ్రామ స్వరాజ్ పోర్టల్లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇందుకు మండలంలో ఉండే 23 ప్రభుత్వ శాఖల నుంచి కమిటీలను వేస్తామని తెలిపారు. తొమ్మిది అంశాల్లో పేదరికం లేని జీవనోపాధులు, ఆరోగ్యకరమైన, చైల్డ్ ఫ్రెండ్లీ, సమృద్ధిగా నీరు, స్వచ్ఛత, స్వయం సమృద్ధి, సామాజిక భద్రత, గుడ్ గవర్నెన్స్ తదితర వాటిలో ఎంత కాలంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ డేవిడ్, ఎంఈఓ ఎన్.అంకయ్య, ఏఓ లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ.రమేష్, వైద్యాధికారి జి.బాలచంద్రబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వి.పద్మావతి, టి.నాగభూషణమ్మ, పంచాయతీ కార్యదర్శులు జి.రాధాకృష్ణ, డి.సురేష్‌కుమార్, ఎం.బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం

ప్రమాదాల నివారణకే ఫేస్ వాష్

మనుబోలు : రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రైవర్లతో ఫేస్ వాష్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని జాతీయ రహదారిపై వాహనాల డ్రైవర్లతో ఫేస్ వాష్ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి వేళల్లో డ్రైవర్ల నిద్రమత్తు కారణంగా అధికంగా ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. డ్రైవర్లకు నిద్రవస్తే రోడ్డు పక్కన వాహనాన్ని నిలిపి నిద్రపోవాలని సూచించారు. నిద్ర రాకుండా మత్తుగా ఉంటే టీ తాగడమో, నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలని సూచించారు. అధిక వేగం, రోడ్డు పైనే వాహనాలను ఆపడం ప్రమాదకరమని వివరించారు. అనంతరం ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మాధవ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్‌తో ఫేస్ వాష్ చేయిస్తున్న ఎస్సై అజయ్‌కుమార్

కామాక్షితాయి సేవలో ఎస్‌బీఐ అధికారులు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని జొన్నవాడలో కొలువైన కామాక్షితాయి అమ్మవారిని ఎస్‌బీఐ జీఎం సంజయ్‌కుమార్, డీజీఎం వరదరాజన్, ఆర్‌ఎం శ్రీనివాసరావు, ఏజీఎం లక్ష్మి బుధవారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు దంపతులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన వీఎస్‌యూ రిజిస్ట్రార్

వెంకటాచలం : రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డిని విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్‌బాబు తాళ్లపూడిలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వీఎస్‌యూలో ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించడానికి, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించి తగిన కృషి చేస్తానని తెలియజేశారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

• ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రూ.28 లక్షలతో నిర్మించిన వాటర్‌ప్లాంట్, అదనపు తరగతి గదులను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన బ్లడ్ ఫ్రీజర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చేసినట్లు తెలిపారు. వైద్యశాఖలో కూడా వినూత్న మార్పులు తీసుకొచ్చిందని, ఆరోగ్యశ్రీ ద్వారా 600 రకాల వైద్యసేవలు అందించేలా సీఎం వైఎస్ జగన్ దృష్టి సారించినట్లు తెలియజేశారు. ఏపీలో అమలవుతున్న పాలన ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలియజేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు అంగన్‌వాడీలకు పదోన్నతి పత్రాలను అందజేశారు. అదేలా ముగ్గురు వలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తహసీల్దార్ పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ విజేత పాల్గొన్నారు.



ఫ్రీజర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం

• 'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్ హరినారాయణన్

మనుబోలు: ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. మనుబోలు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమస్యలను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లో ప్రతి బుధ, శుక్రవారాల్లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నామని తెలిపారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. అర్జీలపై సీఎం కార్యాలయ పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మనుబోలులో నిర్వహించిన కార్యక్రమంలో 36 మంది అర్జీలను అందజేశారని తెలిపారు. అర్జీల్లో దాదాపు 70 శాతం రెవెన్యూ, పంచాయతీ, పురపాలక శాఖకు సంబంధించివని, వీటిలో 99 శాతాన్ని నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారని, వీటిపై అధికారులతో ఇప్పటికే నాలుగైదుసార్లు సమావేశమై పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. జేసీ కూర్మనాథ్, డీపీఓ సుస్మిత, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, సీపీఓ రాజు, డీటీసీ చందర్, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు, ఉద్యానాధికారి సుబ్బారెడ్డి, డీఈఓ గంగా భవానీ, ఎంపీపీ వజ్రమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు అనితమ్మ, సర్పంచ్ పద్మమ్మ, ఉప సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శివకృష్ణయ్య, ఎంపీడీఓ ప్రసాద్ పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న హరినారాయణన్

ఆరోగ్య పథకాలపై కేంద్ర బృందం సర్వే



సర్వే చేస్తున్న కేంద్ర బృంద సభ్యులు

మనుబోలు: కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై మండలంలోని వడ్లపూడి గ్రామంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ కేంద్ర బృందం బుధవారం ర్యాండమ్ సర్వే నిర్వహించింది. టీం లీడర్ తులసిజ్యోతి, జిల్లా నోడల్ అధికారులు టి రాజయ్య, సీహెచ్ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య పథకాల అమలు తీరుపై ఇంటింటికి తిరిగి ఆరా తీశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన టీబీ, లెప్రసీ, కేన్సర్, వ్యాధి నిరోధక టీకాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సంబంధిత వ్యాధిగ్రస్థులకు అందిస్తున్న సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం బృందం సభ్యులు జగదీష్, మహేష్, కావేరి, కుమారి, కవిత, భవాని, సురేంద్ర, సూపర్‌వైజర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా 'నా భూమి- నా దేశం'



కోవూరు : ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా 'నా భూమి– నా దేశం' కార్యక్రమం కోవూరులోని పెళ్లకూరు కాలనీ అంగన్‌వాడీ పాఠశాల ప్రాంగణంలో బుధవారం వేడుకగా సాగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని 10 పంచాయతీల నుంచి తీసుకొచ్చిన మట్టిని పెద్ద బిందెలో వేసి ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీహరి మాట్లాడుతూ ప్రతి పంచాయతీ నుంచి తీసుకొచ్చిన మట్టిని ఒక బిందెలో వేసి ఢిల్లీకి పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ, రాష్ట్ర డీఏఏబీ సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.